తెలుగు డిజిటల్ దినపత్రిక


# సిరి

...People Voice | www.siridaily.com

మంగళవారం, జులై 29, 2025 | సంపుటి-1 సంచిక-229 పేజీలు-10

The Largest Readers Local Digital Daily

# లంచం కొట్టు.. ఆర్డర్ పట్టు!




- జిల్లా పంచాయతీ అధికారి డిమాండ్
- సంగారెడ్డి డీపీవో సాయిబాబాపై ప్రజావాణిలో ఫిర్యాదు
- కోర్టు అనుమతులున్నా జాన్‌తానై
- గత డీపీవో ఆర్డరు ఇచ్చినా వేధింపులే
- రూ.2 లక్షలు డిమాండ్ చేసిన డీపీవో
- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన కారోబార్
- వెలుగులోకి వచ్చిన డీపీవో లీలలు
- అవినీతికి నిలయంగా పంచాయతీ శాఖ

వివరాలు 10లో

ప్రభుత్వ కార్యాలయాల్లో లంచావతారులు పెరిగిపోతున్నారు. బిల్లులు మంజూరు చేయాలన్నా.. దస్త్రాలు ఉన్నతాధికారులకు పంపాలన్నా, రిజిస్ట్రేషన్ ఇలా ప్రతి పనికి కొందరు అధికారులు, సిబ్బంది ధర నిర్ణయించి వసూళ్లకు పాల్పడుతున్నారు. లంచాలు ముట్టజెప్పందే దస్త్రాలు ముందుకు కదలడం లేదు. ఒకవైపు అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు చేస్తూ పలువురిని పట్టుకుని కేసులు నమోదు చేస్తున్నప్పటికీ లంచావతారుల ఆగడాలకు అడ్డుకట్ట పడడం లేదు. తాజాగా సంగారెడ్డి జిల్లా పంచాయతీ అధికారిపైనే గ్రామ పంచాయతీలో గతంలో పనిచేసిన కారోబార్ జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో చర్చనీయాంశంగా మారింది. ఏకంగా జిల్లా పంచాయతీ అధికారి(డీపీఓ) అవినీతిపై ఫిర్యాదు చేయడం ఆ శాఖలో నెలకొన్న అవినీతి అధికారుల భాగోతం బయటపడింది. ఇప్పటికే డీపీవోపై అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.


(సంగారెడ్డి ప్రతినిధి - సిరిన్యూస్)



Prajavani Acknowledgement Receipt

| | |
|---|---|
| Name | :Pandu Goud |
| Mobile No. | : 9440265126 |
| Address | :Banoor,Banoor,Banoor |
| Village | :BHANUR |
| Mandal | :PATANCHERU |
| Grievance Subject | :Requests |

Your Grievance is Registered vide Registration no.SRDDC/E/2025/01195 On28-07-2025Please keep the registration number for all future correspondence. Your Grievance is sent to District Collectorate Sangareddy









పరిహారం చెల్లించడంలో..

3

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలం

- సిగాచి పరిశ్రమ ఘటనలో డెడ్ బాడీలు అప్పగించడంలో..
- నష్ట పరిహారం అందించడంలో ప్రభుత్వం వైఫల్యం
- ప్రమాదం ఎందుకు జరిగిందో బయటపెట్టాలి
- 54 మంది ప్రాణాలు కోల్పోతే కంపెనిపై చర్యలు ఏవీ..?
- రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే బీఆర్ఎస్ తరుపున పోరాటం తీవ్రతరం చేస్తాం
- మాజీ మంత్రి హరీశ్ రావు

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 28 (సిరి న్యూస్) :** సిగాచి కంపెనీ ప్రమాద బాధితుల పక్షాన సంగారెడ్డి అడిషన్ కలెక్టర్ ను మాజీ మంత్రి హరీష్ రావు, సిగాచి పరిశ్రమ ఘటనలో డెడ్ బాడీలు అప్పగించడంలో, పరిహారం అందించడంలో వైఫల్యంపై ప్రభుత్వాన్ని మాజీ మంత్రి హరీశ్ రావు నిలదీశారు. సిగాచి పరిశ్రమ ప్రమాద బాధిత కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీగా వచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ సిగాచి ఘటన జరిగి నెల రోజులు కావొస్తున్నది. బాధిత కుటుంబాలు కన్నీళ్ల మధ్య నెల మాసికం చేసుకుంటున్నారని, సీఎం వచ్చి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. నెల రోజులు అయ్యింది. ఒక్కరికి అందలేదన్నారు.



# పనులు వేగంగా పూర్తి చేయాలి

- పెన్షన్ దారులకు బయోమెట్రిక్ విధానంపై కలెక్టర్ ఆరా!.
- ప్రావీణ్య జిల్లా కలెక్టర్

5

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్

- 120 గ్రీవెన్స్ అర్జీలు స్వీకరణ
- ప్రజలకు సత్వర పరిష్కారం
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

6







9

# చూసొద్దాం నాగమ్మ జాతర

# నేడు పటాన్ చెరు నూతన రేషన్ కార్డుల పంపిణీ

- జిల్లా అధికారులు, రేషన్ డీలర్లతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం
- అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తాం
- ఉచిత రేషన్ బియ్యాన్ని దుర్వినియోగం చేయద్దు
- ప్రజలకు ఎమ్మెల్యే జీఎంఆర్ సూచన



**పటాన్ చెరు, జూలై 28 (సిరి న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని పటాన్ చెరు నియోజకవర్గంలో ఈనెల 29వ తేదీన పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహిస్తున్నామని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం పటాన్ చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ అంశంపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి స్వరూప, ఆయా మండలాల తహసిల్దారులు, రేషన్ డీలర్ల ప్రతినిధులతో ఎమ్మెల్యే జీఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గ పరిధి లోని గుమ్మడిదల, జిన్నారం, అమీన్పూర్, పటాన్ చెరు, రామచంద్రపురం రెవెన్యూ మండలాల పరిధిలో నూతన రేషన్ కార్డుల కోసం 9414 దరఖాస్తులు రాగా, అర్హులైన 2096 దరఖాస్తులు ఆమోదించినట్లు తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గం వ్యాప్తంగా 74,214 రేషన్ కార్డులు వినియోగంలో ఉన్నాయని తెలిపారు. నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డుల ద్వారా బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు లేకుండా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్లను ఆదేశించారు. నూతన రేషన్ కార్డులు మంజూరైన ప్రతి లబ్ధిదారుడు సమావేశానికి హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లబ్ధిదారులందరూ హాజరయ్యేలా ఆయా మండలాల తహసిల్దార్లు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, ఆయా మండలాల తహసిల్దార్లు, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పూర్తయిన ఆడిట్



**పటాన్ చెరు జూలై 28 (సిరి న్యూస్):** 2024-25 ఆర్థిక సంవత్సరంనకు సంబందించిన అన్ని స్కూల్స్ ఆడిట్ పూర్తి అయినట్లు పటాన్ చెరు మండల విద్యాధికారి వై పి నాగేశ్వర్ నాయక్ తెలిపారు. సోమవారం నాడు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో నియోజకవర్గం పరిధిలో ని ఆయుదు మండలాల కు చెందిన మొత్తం 185 పాఠశాలల ఆడిట్ ఈ రోజు పూర్తి అయినట్లు అయన చెప్పారు. పటాన్ చెరు, అమీన్ పూర్, జిన్నారం, గుమ్మడిదల, రామచంద్ర పురం, మండలాల పరిధిలో ని అన్ని ప్రభుత్వ పాఠశాల ల కు చెందిన హెడ్ మాస్టర్లు వచ్చి తమ తమ స్కూల్ కు చెందిన క్యాష్ బుక్, యూ సి లు, అన్ని రకాల రికార్డ్ లు తీసుకొని వచ్చి వారి వారి స్కూల్ ఆడిట్ పూర్తి చేసుకొని వెళ్లారని ఎం ఈ ఓ నాగేశ్వర్ నాయక్ చెప్పారు. ఈ కార్యక్రమం లో అయిదు మండలాల కు చెందిన మండల విద్యాధికారు లు పాల్గొన్నారు.

# వాన పడితే జలవరదలు మురికి వరదలు

- చిన్నపాటి వర్షానికి జలమయమైన రోడ్లు
- మురికి వాసన తట్టుకోలేకపోతున్నా ప్రజలు
- రోగాలకు గురవుతున్న పేటవాసులు
- విష పురుగులు ఇండ్లలోకి
- రావడంతో భయభ్రాంతులకు గురవుతున్న కాలనీవాసులు



**సదాశివపేట. జులై 28 (సిరి న్యూస్) :** సదాశివపేటలో చిన్నపాటి వర్షానికి కూడా రోడ్లన్నీ జలమయంగా మారాయి. రాఘవేంద్ర నగర్ కాలనీ, గురు నగర్ కాలనీ, రహమత్ నగర్, నాగేశ్వర్ నగర్, సిద్దాపూర్ కాలనీ, చిన్నపాటి వర్షానికి కూడా రోడ్లన్నీ జలపాతం లాగా మారాయి. పట్టణంలో చాలా కాలనీలు దుర్గంధంతో నిండిపోయాయి. రోడ్లపైకి మురికి రావడం వల్ల కాలనీవాసులు అనేక ఇబ్బందులకు రోగాలకు గురవుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో మరుగుతో ప్రజలు సీజన్ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది. ఇండ్ల మధ్య మురుగు కుంటలు ఏర్పడడం వల్ల కాలనీవాసులు పిల్లలు పెద్దలు రోగానపడే అవకాశం ఉంటుంది. రోడ్లన్నీ జలమయం కావడంతో విషపురుగులు ఇండ్లలోకి వచ్చే అవకాశం ఉంటుందని కాలనీవాసులు మొరపెట్టుకుంటున్నారు. ఇప్పటికైనా రోడ్లు మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని కోరుతున్నారు. బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో జలమయం కావడంతో పాదచారులకు ఇబ్బందులకు గురవుతున్నారు. రేమత్ నగర్ కాలనీలో ఇండల్లోకి వర్షపు నీరు రావడంతో కాలనీవాసులు బెంబేలెత్తుతున్నారు.

**పడకేసిన పారిశుధ్యం.**

సదాశివపేట పట్టణంలో ప్రధాన రహదారులకు అనుకొని ఉన్న మరుగు వరద నీటి కాలువల నిర్మాణ సమయంలో అధికారులు ప్రణాళిక ప్రకారం వివరించలేదు దీంతో అందులో మురుగు వెళ్లకుండా నిల్వ ఉండే పరిస్థితి ఏర్పడింది. పలువాడలలో అంతర్గత ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.

**డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో మురుగుతో ప్రజలు సీజనల్ వ్యాధులు బారిన పడే ప్రమాదం ఉంది.**

కొన్ని ప్రాంతాల్లో కల్వర్టులు లేకపోవడం వల్ల డ్రైనేజీలు పూర్తిగా మూసుకుపోవడంతో డ్రైనేజీ రోడ్లపైకి రావడం జరుగుతుంది. పి ఎస్ ఎం ఎల్ కాలనీలోనీ రోడ్లన్నీ బురదమయంగా మారాయి. ఇప్పటికైనా తాము పడే ఇబ్బందులను పట్టించుకోవాలని కాలనీవాసులు వ్యక్తం చేస్తున్నారు.



# నూతన వంటశాల గదిని ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం



**పటాన్ చెరు, జూలై 28 (సిరి న్యూస్) :** పటాన్ చెరు పట్టణ పరిధిలోని మహాదేవుని ఆలయంలో నూతనంగా నిర్మించిన వంటశాల గదిని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, గూడెం మధుసూదన్ రెడ్డి, ప్రతాప్ గౌడ్, కంకర శ్రీను, వెంకటేష్, శంకర్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్,నూతన సబ్ కలెక్టర్ ని శాల్వాతో సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ జూలై 28 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ నియోజకవర్గానికి నూతనంగా ఏర్పడిన సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే యం,భూపాల్ రెడ్డి, ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్ మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రావు పాటిల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ విట్టల్, శివకుమార్, శ్రీనివాస్, దస్తగిరి, తదితరులు ఉన్నారు.






- సిగాచి పరిశ్రమ ఘటనలో డెడ్ బాడీలు అప్పగించడంలో..
- నష్ట పరిహారం అందించడంలో ప్రభుత్వం వైఫల్యం
- ప్రమాదం ఎందుకు జరిగిందో బయటపెట్టాలి
- 54 మంది ప్రాణాలు కోల్పోతే కంపెనిపై చర్యలు ఏవీ..?
- రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే బీఆర్ఎస్ తరుపున పోరాటం తీవ్రతరం చేస్తాం
- మాజీ మంత్రి హరీశ్ రావు

# పరిహారం చెల్లించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలం





**సంగారెడ్డి ప్రతినిధి, జులై 28 (సిరి న్యూస్) :** సిగాచి కంపెనీ ప్రమాద బాధితుల పక్షాన సంగారెడ్డి అడిషన్ కలెక్టర్ ను మాజీ మంత్రి హరీష్ రావు, సిగాచి పరిశ్రమ ఘటనలో డెడ్ బాడీలు అప్పగించడంలో, పరిహారం అందించడంలో వైఫల్యంపై ప్రభుత్వాన్ని మాజీ మంత్రి హరీశ్ రావు నిలదీశారు. సిగాచి పరిశ్రమ ప్రమాద బాధిత కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీగా వచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ సిగాచి ఘటన జరిగి నెల రోజులు కావొస్తున్నది. బాధిత కుటుంబాలు కన్నీళ్ల మధ్య నెల మాసికం చేసుకుంటున్నారని, సీఎం వచ్చి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. నెల రోజులు అయ్యింది. ఒక్కరికి అందలేదన్నారు. అంతిమ కార్యక్రమాలు జరిపేందుకు శవాలు కూడా ఇవ్వని దుస్థితి, బూడిదను తీసుకువెళ్లి గోదావరిలో కలుపుకున్నమని కన్నీరు పెట్టుకుంటున్నారు. ఉమ్మడి ఏపీలో, మన రాష్ట్రంలో ఇంత దారుణమైన ప్రమాద ఘటన జరగలేదు. 54 మంది చనిపోతే ప్రభుత్వ స్పందన అత్యంత దయనీయం...బాధ్యతా రాహిత్యం... ఎక్స్ గ్రేషియా, డెత్ సర్టిఫికేట్ ఎప్పుడు ఇస్తారు అని బాధితులు అడిగితే, ఎస్ ఎల్ బీ సీ ఘటనలో శవాలు కూడా రాలేదు, మీకు బూడిదైనా దొరికింది అని అత్యంత అమానవీయంగా మాట్లాడుతున్నారని చెబుతున్నారు. ఏపీ, బిహార్, జార్ఖండ్, యూపీ నుంచి రావాలంటే, ఉండాలంటే 20, 30 వేలు ఖర్చు అవుతుందని కుటుంబ సభ్యులు బాధపడుతున్నారు. సీఎం కోటి ఇస్తామన్నరు, ఎప్పుడు ఇస్తారు, ఎవరు ఇస్తారు అని అడిగితే ఎవరూ చెప్పడం లేదని అంటున్నారు.




చాలా మంది ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నారు. తీవ్రంగా గాయపడ్డవారికి సీఎం పది లక్షలు ఇస్తామని చెబితే, 50వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. హైకోర్టులో సైంటిస్ట్ ఫర్ పీపుల్ స్వచ్ఛంద సంస్థ బాధితులకు పరిహారం ఇవ్వాలని రిట్ పిటిషన్ వేసింది. నెల గడిచినా ఎంత మంది చనిపోయారు, ఎంత మంది క్షతగాత్రులు అధికారికంగా వెల్లడించలేదన్నారు. చనిపోయిన వారి పేర్లు, ఎవరెవరికి ఎంత ఇచ్చారు, క్షతగాత్రులకు ఎంత ఇచ్చారు అనేది ఈ ప్రభుత్వం ఎందుకు దాచి పెడుతుదన్నారు. ఇప్పటి వరకు నష్ట పరిహారం వివరాలు వెల్లడించకుండా ఎందుకు గోప్యంగా ఉంచారు సమాధానం చెప్పాలని, చనిపోయిన జగన్మోహన్ కొడుకు యశ్వంత్ ఇచ్చిన ఫిర్యాదులో.. సిగాచి కంపెనీలో పాత మిషన్ వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని అనేక సార్లు కార్మికులు చెప్పినా, కంపెనీ పట్టించుకోలేదని పేర్కొన్నారు. అంటే యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యం ఉంది. ఎందుకు యాజమాన్యం మీద కేసు పెట్టలేదు.. ఫిర్యాదులో స్పష్టంగా ఉంది, ఎఫ్ ఐ ఆర్ కూడా అయ్యింది. ఎందుకు యాజమాన్యం కాపాడుతున్నవు రేవంత్ రెడ్డి ఎందుకు యాజమాన్యంతో కుమ్మక్కు అయ్యావు, కంపెనీతో ఉన్న లాలూచి ఏమిటి? బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. శవాలు ఇవ్వకుండా 8 మంది మిస్సింగ్ అంటూ ఎందుకు వేధిస్తున్నారు. వెంటనే డెత్ సర్టిఫికేట్ ఇచ్చి, ఆ కుటుంబాలకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలి.

మేం అందరం డిమాండ్ చేస్తే తెల్లారి మెల్లగ సీఎం వచ్చి, మీడియా ముందు ఫోజులు కొట్టిండు

కంపెనీని తట్టినట్లు బిల్డప్ ఇచ్చి పోయిండు...కోటి ఎవరు ఇస్తారు, ప్రభుత్వమా, కంపెనీనా అని మీడియా వారు అడిగితే ఎవరు ఇస్తే ఏందని ఆరోజు సీఎం దబాయించిండు దీనికి మీరే సాక్ష్యం అని అన్నారు. కంపెనీ కూడా 15 రోజుల్లో పరిహారం ఇస్తామని పత్రికా ప్రకటన ఇచ్చింది. ఇప్పటికీ దిక్కులేదు. ఏపీలో 2024, ఆగస్టు 20 నాడు అనకాపల్లిలో ఓ కంపెనీ ప్రమాదం జరిగి 17 మంది మరణిస్తే, కొందరికి గాయాలు అయితే మూడు రోజుల్లో కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడితే 50లక్షలు, తక్కువగా గాయ పడితే 25లక్షలు ఇచ్చారు. అక్కడ మూడు రోజుల్లో ఇస్తే, ఇక్కడ నెల రోజులు గడిచింది. ఎందుకు ఇవ్వడం లేదు. వలస కార్మికులు తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు అని వారికి ఎంతో గౌరవం ఇచ్చాడు కేసీఆర్ అని అన్నారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం మృతదేహాలను నూనె డబ్బాల్లో ప్యాక్ చేసి ఇచ్చిండు...ఇది రేవంత్ రెడ్డి, ఈ కాంగ్రెస్ దుర్మార్గ, అమానవీయ చరిత్ర అని ఎద్దేవా చేశారు. వలస కార్మికుల డెడ్ బాడీలను అగౌరవపరిచావు... ఇంత దారుణం ఎందుకు రేవంత్ రెడ్డి, అసలు ఎందుకు ఈ ప్రమాదం జరిగిందో ఎందుకు బయట పెట్టడం లేదు...నువ్వు వేసిన కమీటి రిపోర్టు యాడ పోయింది. నెల రోజులు గడస్తున్నా, 54 మంది ప్రాణాలు కోల్పోతే ఎందుకు కంపెనిపై చర్యలు తీసుకోవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే బిఆర్ఎస్ తరుపున పోరాటం తీవ్రతరం చేస్తాం సీఎం ఇలాంటి విషయంలో బాధ్యతారాహిత్యంగా ఉండటం సరికాదు. ఇప్పటికైనా కళ్ళు తెరువు అని ప్రశ్నించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, సునీత లక్ష్మారెడ్డి, మాణిక్ రావు, ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, శివాజీ పరిశ్రమలో మృతి చెందిన బంధువులు కుటుంబ సభ్యులు టిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు ? అనర్హులకు డబుల్ బెడ్ రూమ్ ?



- నిజమైన లబ్ధిదారులకు మొండి చెయ్యి
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ రాలేదు
- మళ్లీ ఇప్పుడు ఈ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు రాలేదు
- సారు మేము పేద వాళ్లకు ఇచ్చే ఇళ్ల కు అర్హులము కామ ?
- లేక ఈ ఇళ్లను ఉన్నవారికే ఇస్తారా ?
- 6వార్డుకి చెందిన మృతారి ఎల్లమ్మ భర్త రాజయ్య ఆవేదన

**ఆందోల్ జులై 28 (సిరి న్యూస్) :** ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 6వార్డ్ కి చెందిన మృతరీ ఎల్లమ్మ భర్త రాజయ్య గత 50 సంవత్సరాల నుండి కుమ్మరిగూడెం గ్రామంలో నివసిస్తున్నారు. ఆయనకు ఒక కొడుకు , కూతురు, కోడలు వీళ్లు గత 50 సంవత్సరాలు ఇక్కడే పుట్టి పెరిగిన ఇప్పటివరకు కూడా ఇల్లు లేక కిరాయి రూమ్ లో ఉంటున్నారు, గత బిఆర్ఎస్ పాలనలో ఇల్లు లేదని ఎంక్వైరీ చేసిన తర్వాత కూడా వీళ్లకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేరు అప్పటి బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ కానీ ,చైర్మన్ వీళ్లకు ఎవరు పట్టించుకోలేరు. కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇల్లు ఇస్తామన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకే , సొంత స్థలం ఉన్న వాళ్లకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన ఇక్కడ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు అధికారులు. ఇప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఉన్న నాయకులే మళ్లీ కాంగ్రెస్ గెలుపొందిన తర్వాత కాంగ్రెస్ లోకి దూకుడు మొదలుపెట్టి నిరుపేదలకు ఇల్లు రాకుండా వ్యవహరిస్తున్నారు. అధికారులు కూడా మాజీ బిఆర్ఎస్ నాయకులకే మద్దతు పలుకుతున్నారు. ఎందుకని అధికారులకు ప్రశ్నిస్తే ఇందిరమ్మ కమిటీలో ఎవరికైతే ఇల్లు మంజూరు చేయమని వాళ్ళు మాకు చెప్తే మేము చెప్పిన విధంగానే చేస్తామని అధికారులు కూడా వ్యవహరిస్తున్నారు. 5 ,6 వార్డులలో నిరుపేద కుటుంబాలకు ఇల్లు లేక చాలామంది ఉన్నారు. కాంగ్రెస్కు ఓటేస్తే మేము ఇల్లు ఇస్తామని అప్పటి నాయకులు చెప్పారు ఇప్పుడు ఇల్లు అడుగుతే మాకు తెలియదు అని ఎవరికి వారే తప్పించుకుంటున్నారు. రాబోయే మున్సిపల్ ఎలక్షన్లు మాకు ఓట్లు అడగడానికి వచ్చినప్పుడు వారికి తగిన గుణపాఠం చెపుతామని వాళ్లు అన్నారు. 5,6 వార్డులో జిల్లా కలెక్టర్ అమ్మ స్వచ్ఛందంగా పనిచేసే అధికారులతో ఎంక్వైరీ చేసి అర్హత ఉన్న వాళ్లకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చెయ్యాలని ప్రజలు కోరుతున్నారు.

# ఖేడ్ నూతన సబ్ కలెక్టర్‌గా ఎన్. ఉమా హారతి బాధ్యతలు



**నారాయణఖేడ్, జూలై 28 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ నియోజకవర్గానికి కొత్తగా నియమితులైన సబ్ కలెక్టర్ ఎన్. ఉమా హారతి సోమవారం ఆర్డీవో అశోక్ చక్రవర్తి నుండి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నారాయణఖేడ్‌కు సబ్ కలెక్టర్‌గా రావడం ఎంతో సంతోషంగా ఉందని,ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఏ సమస్య ఉన్న ప్రజలు నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చు అన్నారు.ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే నా మొదటి లక్ష్యమని ఆమె తెలిపారు. ప్రజా సేవలో పారదర్శకత, వేగవంతమైన స్పందన కోసం తాను పని చేస్తానన్నారు. నియోజకవర్గ ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్న నమ్మకాన్ని ఆమె వ్యక్తం చేశారు.

# శ్రావణ మాసంలో భజన కార్యక్రమం

- ఆలయ కమిటీ అధ్యక్షులు నాగారం శ్రీనివాస్



**సదాశివపేట. జులై 28 (సిరి న్యూస్) :** శ్రావణమాసం సందర్భంగా లోపలి కోట హనుమాన్ మందిరంలో 41 రోజులపాటు భజన మండలిచే ప్రతిరోజు రాత్రి భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని హనుమాన్ మందిరం ఆలయ కమిటీ అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ తెలిపారు. శ్రావణమాసం అనేది శివునికి ఈ మాసం ప్రత్యేకమైనదని ఆ పరమశివునికి పూజలతో కొలిస్తే కోరిన కోరికలు తీర్చడంతోపాటు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో కలిగి ఉంటారని కాబట్టి శివుని ప్రజలు నమ్మకంగా ఈ మాసం మొత్తం పూజిస్తారు అన్నారు. ఈ భజన మండలి లో శ్రీనివాస్ పంతులు, శ్రీరాం శ్రీనివాస్, రాచన్న చారి, గాజుల అశోక్, జైరాం మనోహర్, మునిపల్లి రామకృష్ణ, పోల మనోహర్, గుజ్జరి శంకర్, ఆధ్వర్యంలో ప్రతిరోజు భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.

# కార్మికుల ఐక్యపోరాటాల ద్వారానే హక్కుల సాధన



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 28 (సిరి న్యూస్) :** కార్మికులు ఐక్యంగా పోరాడితేనే హక్కులు రక్షించుకుంటామని, కార్మిక వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్లు రద్దయ్యే దాకా పోరాటం ఆగదని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. సోమవారం నుండి 30 వరకు జరిగే సంగారెడ్డిలో పారిశ్రామిక యూనియన్ల నాయకత్వ స్థాయి ట్రేడ్ యూనియన్ తరగతులు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం పట్టించుకోకుండా కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందన్నారు. నిత్యావసర ధరలు పెరిగినా కార్మికుల వేతనాలు మాత్రం పెరగలేదని అన్నారు. పెరిగిన ధరలతో ఒక్కొక్క కుటుంబంపై మోయలేని భారం పడుతుందన్నారు. లేబర్ కోడ్‌లు అమలు చేస్తున్నారని, రాష్ట్రంలో 8 గంటల పనివిధానాన్ని 10 గంటలకు పెంచటం, మహిళలతో రాత్రివేళ పనిచేయించే అవకాశం కల్పించటం వంటివి లేబర్ కోడ్‌ల అమలులో భాగమేనని వివరించారు. ఈ నేపథ్యంలో కార్మికులు సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలన్నారు. కార్మికులను బానిసలు చేసేలా అమలు చేయాలని చూస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయకపోతే కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తీరుతామన్నారు. కార్మిక వర్గం పొట్టగొట్టే విధంగా కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లు తీసుకురావాలనుకోవడం మోడీ దుర్మార్గమైన చర్య అన్నారు. రాబోయే కాలంలో మరింత సమరశీలంగా పోరాడడం ద్వారా మాత్రమే లేబర్ కోడ్లను రద్దు చేయించుకోగలమని ఆయన అన్నారు. కార్మికులు ఆర్థిక ప్రయోజనాలే కాకుండా రాజకీయ చైతన్యం కూడా కలిగి ఉండాలన్నారు. అనేక పరిశ్రమలో కాంటాక్ట్ కార్మికులు, అప్రెంటిస్, అనుభవం లేని కార్మికులతో పని చేయిస్తున్నారన్నారు. పాశంమైలారం పారిశ్రామిక ప్రాంతంలోని శిగాచి పరిశ్రమలో గత నెల సంభవించిన ప్రమాదంలో మృతుల కుటుంబాలకు ప్రభుత్వం, యాజమాన్యం ప్రకటించిన కోటి రూపాయల పరిహారం ఇవ్వడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఒకే విడతలో చెల్లించకుండా విడతల వారీగా చెల్లించడం అంటే బాధిత కుటుంబాలను మోసం చేయడం తప్ప మరోటి కాదన్నారు. ఇప్పటికే బిక్కుబిక్కుమంటూ జీవితాలు గడుపుతున్న ఆ కుటుంబాలకు ఆర్థిక భరోసా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే ప్రకటించిన కోటి రూపాయల పరిహారం చెల్లించాలనీ లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బీరం మల్లేశం, సాయిలు, నాయకులు రాజయ్య, మాణిక్, పాండురంగారెడ్డి, ప్రవీణ్, యాదగిరి, మహిపాల్, విద్య సాగర్,ప్రసన్న రావు ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం



**పటాన్ చెరు, జూలై 28 (సిరి న్యూస్) :** రామచంద్రపురం డివిజన్ పరిధిలోని ఎస్సీ కాలనీలో ఒక కోటి 30 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ ను పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. అన్ని వర్గాల వారికి ఇది ఎంత గానో ఉపయోగ పడుతుందని అయన అన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# పనులు వేగంగా పూర్తిచేయాలి

- కేజీబీవీ విద్యార్థులకు ఎంఎస్ వర్డ్, ఎక్సెల్ నేర్పాలి
- హత్నూర కేజీబీవీ పాఠశాలలో కలెక్టర్ రాత్రి నిద్ర
- విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేసిన కలెక్టర్
- హత్నూర ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో తహసీల్దార్లతో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమీక్ష
- రెవెన్యూ అధికారులు వచ్చిన దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి
- పెన్షన్ దారులకు బయోమెట్రిక్ విధానంపై కలెక్టర్ ఆరా!.
- ప్రావీణ్య జిల్లా కలెక్టర్

సంగారెడ్డి ప్రతినిధి, జులై 28 (సిరి న్యూస్): హత్నూర కేజీబీవీ పాఠశాలలో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య, హత్నూర కేజీబీవీ పాఠశాలలో రాత్రి నిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. పాఠశాలలో అన్ని తరగతులు డిజిటల్ విధానంలో ప్రణాళిక ప్రకారం బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు భవిష్యత్తులో విద్యార్థులు కాంపిటేటివ్ పరీక్షలు ఐఐటి నీటి ఎంసెట్ ఇలాంటి పరీక్షలకు సిద్ధపడేలా ప్రోత్సహించాలన్నారు. కేజీబీవీ విద్యార్థులకు కంప్యూటర్ కు సంబంధించిన ఎమ్మెస్ వర్డ్ ఎక్సెల్ లను నేర్పించాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. కలెక్టర్ విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేశారు. పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ను , డైనింగ్ హాల్ను కిచెన్ షెడ్డును ,స్టోర్ రూమ్ ను డిజిటల్ తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. స్టడీ అవర్లో విద్యార్థులతో మాట్లాడారు . వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అవసరమైన మౌలిక వసతులు మౌలిక వసతుల మెరుగు కోసం సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా పాఠశాలలో మౌలిక వసతుల మెరుగు కోసం రూ 19.5లక్షల నిధులు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం రుచికరమైన భోజనం ప్రతిరోజు అందించాలని సిబ్బందికి సూచించారు. వర్షాకాలంలో విద్యార్థులు అనారోగ్యాల బారిన పడకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని సిబ్బందికి కలెక్టర్ సూచించారు. పాఠశాల పరిసరాలలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని విద్యార్థులకు నాణ్యమైన విద్య తోపాటు, రుచికరమైన భోజనం అందించాలని ఇప్పటినుండి విద్యార్థులకు భవిష్యత్తుపై భవిష్యత్తులో చదివే వివిధ కోర్సులపై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కలెక్టర్, అధికారులు ఆవరణలో మొక్కలు నా టారు. అనంతరం కలెక్టర్ ప్రావిణ్య, జడ్పీ డిప్యూటీ సీఈవో స్వప్న, తాసిల్దార్ షేక్ పర్వీ న్, ఎంపీడీవో తదితర అధికారులు కేజీబీ పాఠశాలలో రాత్రి విద్యార్థులతో కలిసి నిద్రించారు.

**-ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై కలెక్టర్ సమీక్ష**

హత్నూర మండల పర్యటనలో భాగంగా కలెక్టర్ పి. ప్రావిణ్య మొదటగా ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఎంపీడీవో, తాసిల్దార్ షేక్ పర్వీన్, జెడ్పి డిప్యూటీ సీఈవో స్వప్న లతో మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమీక్ష జరిపారు. మండలానికి 596 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా ఇప్పటివరకు 582 మందికి ప్రొసిడింగ్లు అందజేసినట్లు అధికారులు కలెక్టర్ తెలిపారు. వీటిలో 232 ఇండ్ల నిర్మాణం పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులలో అర్హులైన వారికి స్త్రీ నిధి, ఎస్ హెచ్ జి గ్రూప్ లోన్లు విరివిగా అందించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులలో బిస్మిట్ స్థాయికి రాగానే లబ్ధిదారులకు మొదటి బిల్లు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కు సూచించారు. మంజూరైన లబ్ధిదారులందరూ ఇండ్ల నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించేలా వారికి అవగాహన కల్పించాలని అధికారులకు మండలంలోని ఆదర్శ పాఠశాలలో అవసరం ఉన్నచోట మౌలిక వసతులను ఉపాధి హామీ పథకం ద్వారా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించిన దరఖాస్తులు వివరాలను తాసిల్దార్ని అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులు, పరిష్కరించిన వివరాలను వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని తహసిల్దార్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఇఒ వెంకటేశ్వర్లు, టీజీ ఈడబ్ల్యుఐడీసీ , శ్రీనివాస్ రెడ్డి , డిఈ రాజు, కెజిబివి ప్రత్యేక అధికారి విజయలక్ష్మి,, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మిక అధికారి గిరిరాజుపై
# రేపు విచారణ




నారాయణఖేడ్ జులై 28 (సిరి న్యూస్) : కార్మిక శాఖ అధికారి కార్యాలయానికి రానున్న అధికారులు. అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ కార్మికులకు, లబ్ధిదారులకు ఇబ్బందులకు గురిచేస్తున్న నారాయణఖేడ్ సహాయకార్మిక అధికారి గిరిరాజును జిల్లా అధికారులు సెలవులపై ఇంటికి పంపించిన సంగతి తెలిసిందే.అనేకమంది పేద కార్మికులకు, మహిళలకు ప్రభుత్వం నుండి రావాల్సిన పథకాలు ఇవ్వకుండా, నూతన కార్మిక కార్డుల కోసం డబ్బులు ఇస్తేనే పని కానిస్తానని ఇబ్బందులకు గురిచేయడంతో కొందరు నాయకులు,లబ్ధిదారులు,బాధితులు గతనెల 18న కార్మిక శాఖ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి,ఆయనను ఘోరావ్ చేశారు. సిరి న్యూస్ పత్రికల్లో వచ్చిన వార్తకు జిల్లా అధికారులు గిరిరాజును సెలవులపై ఇంటికి పంపించారు. ఆయనపై వచ్చిన ఆరోపణల మేరకు జిల్లా అధికారులు విచారణ నిమిత్తం మంగళవారం ఉదయం 10గంటలకు నారాయణఖేడ్ కార్యాలయానికి రానున్నారు.

## కుమార్తె వివాహానికి హాజరుకండి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని ఆహ్వానించిన జగ్గారెడ్డి సతీమణి శ్రీమతి నిర్మల జయప్రకాశ్ రెడ్డి



పటాన్ చెరు, జూలై 28 (సిరి న్యూస్): ఆగస్టు 7వ తేదీన సంగారెడ్డి లోని రామ మందిరంలో నిర్వహించనున్న తమ కుమార్తె వివాహానికి హాజరుకావాలని కోరుతూ పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి ఆహ్వానించారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో జగ్గారెడ్డి సతీమణి శ్రీమతి తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## ఖేడ్, నూతన సబ్ కలెక్టర్‌ని సన్మానించిన డీఎస్‌పీసీఐఎస్ఐ



నారాయణఖేడ్ జూలై 28 (సిరి న్యూస్): నారాయణఖేడ్ నియోజకవర్గానికి నూతనంగా ఏర్పడిన సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేతో స్వాగతం పలికిన నారాయణఖేడ్ డివిజన్ డి.ఎస్.పి వెంకట్ రెడ్డి, సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్.ఐ విద్యాచరణ్ రెడ్డి, సోమవారం నారాయణఖేడ్ నియోజకవర్గ సబ్ కలెక్టర్గా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని తెలిపారు.

# గోల్డ్ మెడలిస్టుకు సన్మానం



నారాయణఖేడ్ జూలై 28 (సిరి న్యూస్): స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్లో ఇటీవల తెలంగాణ యూనివర్సిటీ టాపర్గా నిలిచి గోల్డ్ మెడల్, కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డును తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అందుకున్న మలమంచి గురురాజ్ శర్మ సతీమణి శిల్పకు నారాయణఖేడ్ పట్టణ శివారులోని వెంకటాపూర్ చౌరస్తాలోని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో ఆలయ కమిటీ బాధ్యులు,పద్మశాలి సంఘం సభ్యులు సోమవారం శాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆలయ కమిటీ బాధ్యులు మాట్లాడుతూ మహిళలు మల మంచి శిల్పను ఆదర్శంగా తీసుకుని ఉన్నత చదువులు చదువుకొని అత్యున్నత లక్ష్యాలు సాధించాలని కోరారు. పద్మశాలి సంఘం సభ్యులు చేసిన సన్మానం మమ్మల్ని ఎంత గానో ఆనందపరిచిందని గురురాజ్ శర్మ దంపతులు అన్నారు. సం ఘం సభ్యులు, మ హిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**టేక్మాల్ జులై 28 (సిరి న్యూస్) :** టేక్మాల్: మండలం ఎల్లకుర్తి,ధన్నూర గ్రామాలలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఇందిరమ్మ ఇండ్లు, గ్రామంలో ఫ్రైడే-డ్రై డే కార్యక్రమం నిర్వహణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముందుగా టేక్మాల్ మండలం ఎల్లకుర్తి ,ధన్నూర గ్రామలలో పర్యటిస్తూ గ్రామ పరిసరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గత సంవత్సరం డెంగీ, మలేరియా కేసులు ఎక్కడ ఎక్కువ నమోదయ్యాయో ఆ ఏరియాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమలన్నీ నిర్మూలనకు ఫాకింగ్ చేపట్టాలన్నారు. గ్రామాలలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వాసుపత్రిలో అన్ని రకాల మందుల నిల్వలు అందుబాటులో ఉంచాలని, ఆరోగ్య సిబ్బందిని అప్రమత్తం చేయాలని, ఇంటింటికి ఆరోగ్య సర్వే వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించి లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేదవారి సంక్షేమం కోసం రూపొందించిన పథకం అన్నారు. నిరుపేదలకు సొంతింటి కల సహకారం చేయాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని క్షేత్రస్థాయిలో త్వరితగతిన ఇండ్లు నిర్మించుకోవాలని బిల్లుల ప్రభుత్వం వెంటనే మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్

- 120 గ్రీవెన్స్ అర్జీలు స్వీకరణ
- ప్రజలకు సత్వర పరిష్కారం
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ కలెక్టరేట్ జులై 28 (సిరి న్యూస్) :** కలెక్టరేట్ లోని కాన్ఫెరెన్స్ హల్ లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యల పైన జిల్లా కలెక్టర్ కు వినతులను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ..గ్రీవెన్స్ దరఖాస్తులకు వివిధ శాఖల అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తూ..సత్వర పరిష్కారం చూపి ప్రజలకు ఊరట కల్పించాలన్నారు. ప్రతీ వారం వచ్చే వినతులను ఎప్పటికప్పుడు ఆయా దరఖాస్తులను ప్రాధాన్యత క్రమం లో పరిశీలించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు .క్షేత్ర స్థాయిలో అర్జిదారుల సమస్య లు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు.ఈ నాటి ప్రజావాణి కార్యక్రమానికి 120 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అందులో భూ సమస్యలు50, పెన్షన్ గురించి 15, ఇందిరమ్మ ఇండ్లకోసం 18,ఇతర సమస్యలపై 37,దరఖాస్తులు ఉన్నాయని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ , డిఆర్డిఓ భుజంగరావు, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేఎంపీ స్థానాల్లో రిజర్వేషన్స్ కల్పించాలి

- గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్



**మెదక్ కలెక్టరేట్ జులై 28 (సిరి న్యూస్) :** పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఎమ్మెల్యే,ఎంపీ స్థానాల్లో రిజర్వేషన్ కల్పించాలని,బుల్లెట్ కంటే శక్తివంతమైనది బ్యాలెట్ కాబట్టి గిరిజనులంతా ఏకతాటి పైకి వచ్చి ఐక్యమత్యం చాటాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ అన్నారు.సోమవారం మెదక్ కలెక్టరేట్ ఆవరణలో మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్రంలో ఉండే మొత్తం గిరిజనుల జనాభా దామాష ప్రకారం రిజర్వేషన్లు,బడ్జెట్టు,ఇతర సౌకర్యాలు లభిస్తాయన్నారు. 2014 కు పూర్వం సమైక్యాంధ్ర ప్రదేశ్ లో గిరిజనులకు ఆరు శాతం లభించే రిజర్వేషన్లు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పెరిగిన జనాభా ప్రకారం గిరిజనులకు పది శాతం రిజర్వేషన్లు పెరిగాయి. కానీ,తెలంగాణ రాష్ట్ర గిరిజన జనాభాలో కేవలం మూడు జిల్లాల్లో రెండు నుండి మూడు శాతం జనాభా కలిగిన ఏజెన్సీ ప్రాంతాల గిరిజనులకే పరిమితం అయ్యాయని అసెంబ్లీలో పన్నెండు, జిల్లాల్లో ఉండే ఏజెన్సీ ప్రాంతాల్లోనే పార్లమెంటులో 2స్థానాలు కేటాయించి, రాష్ట్ర గిరిజన జనాభాలో ఏడు నుండి ఎనిమిది శాతం గిరిజనులు ఉండే ఏడు మైదాన ప్రాంత జిల్లాల గిరిజనులకు అసెంబ్లీ,పార్లమెంట్ స్థానాల్లో ఒక్క స్థానాన్ని కూడా కేటాయించలేరన్నారు. దీనిప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని పది జిల్లాల్లోని కేవలం మూడు ఏజెన్సీ జిల్లాల గిరిజనులకే అసెంబ్లీ, పార్లమెంట్ చట్టసభల్లో అవకాశం కల్పించి మైదాన ప్రాంతం లోని 7జిల్లాల గిరిజనులకు చట్టసభలకు రాకుండా నిరోధించారు. రాజ్యాంగం స్పిరిట్ ప్రకారం ఏజెన్సీ ఏరియాలో మైదాన ప్రాంత గిరిజనేతరులు చట్ట సభల్లో కానీ లోకల్ బాడీ ఎన్నికల్లో గాని పోటీ చేసే అవకాశముండదు,కనుక ఆయా చట్ట సభల స్థానాలు ఆటోమేటిక్ గా గిరిజనులకే దక్కుతాయి. కానీ మొత్తం పది శాతం గిరిజన జనాభాలో ఏడు శాతం గిరిజన జనాభా కలిగిన మైదాన ప్రాంత జిల్లాల గిరిజనులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు లభించే రిజర్వేషన్లకు అదనంగా వారి జనాభా ప్రకారం మిగతా మైదాన ప్రాంత జిల్లాల గిరిజనులకు వారికి లభించవలసిన 7 ఏడు శాతం రిజర్వేషన్లు కల్పించి అసెంబ్లీ మరియు పార్లమెంటు స్థానాల యందు మైదాన ప్రాంతాల్లో నివసించే గిరిజనులకు రిజర్వేషన్లు ఇవ్వకుండ ఘోరమైన అన్యాయాన్ని తలపెట్టి మైదాన ప్రాంతాలలోని గిరిజనుల హక్కులను కాలరాసారు.రాష్ట్ర గిరిజన జనాభాలో 70% మైదాన ప్రాంత గిరిజనులు ఉన్నటువంటి ఉమ్మడి జిల్లాలు మహబూబ్ నగర్, మెదక్, రంగారెడ్డి, నిజామాబాద్, కరీంనగర్, నల్లగొండ మరియు హైదరాబాద్ లో అసెంబ్లీ మరియు పార్లమెంటు యందు మైదాన ప్రాంత గిరిజనులకు సీట్లు కేటాయించాలన్నారు.

**పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి**

మెదక్ జిల్లాలోని గిరిజన తండాల వారు గత కొన్ని సంవత్సరాల నుండి ఫారెస్ట్ భూములను సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నటువంటి గిరిజనులకు వెంటనే పోడు భూముల పట్టాలను ఇవ్వాలని,పెండింగ్ లో వున్నా గిరిజనుల డిఐసి సబ్సిడీలను వెంటనే మంజూరు చేయాలని 57 సంవత్సరాలు దాటిన గిరిజన వృద్ధులకు పింఛన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం మెదక్ నియోజకవర్గం అధ్యక్షులు శ్రీను నాయక్, ఉపాధ్యక్షులు సానిక్ష ఫౌండేషన్ నిర్వాహకులు శివనాయక్, జాదవ్ రమేష్,కిషోర్, విజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభానికి కారు ఢీకొని ఒకరి మృతి

- ఇరువురికి తీవ్ర గాయాలు
- ఎస్సై నారాయణ గౌడ్

**శంకరంపేట జులై 28 (సిరి న్యూస్) :** విద్యుత్ స్తంభానికి కారు ఢీకొని పల్టీ కొట్టి వరి పొలంలో పడగా కార్లో ఉన్న ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి పంపినట్లు స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు. ఎస్సై కథనం వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ నుండి చేగుంట వైపు వెళుతున్న ఎర్టిగా కారు టీఎస్ 10 ఈ బి 6336 మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు ఎదురుగా 33 కెవి కరెంట్ స్తంభానికి ఢీకొనగ అందులో ఉన్న చేగుంట మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన కర్రే జస్వంత్(18) అక్కడికక్కడే మృతి చెందాడని, అలాగే అచ్చంపేట గ్రామానికి చెందిన మత్తడి రమేష్,రుద్రారం గ్రామానికి చెందిన చాకలి రాముకు తీవ గాయాలతో ఉండగా వీరిని మెరుగైన చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుని తండ్రికర్రే రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





# వికలాంగులకు చేయూత

- పెన్షన్ల కై సంగారెడ్డి తరలిన వీహెచ్‌పీఎస్ నాయకత్వం

**జహీరాబాద్. జూలై 28 (సిరి న్యూస్) :** ఉల్లాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ నియోజక వర్గ ఇన్చార్జ్ ఆధ్వర్యంలో అబ్రహం మాదిగ ఎమ్మెస్పీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సమన్వయంతో జహీరాబాద్ నియోజకవర్గ స్థానిక రాభసా అతిథి గృహం నుండి సంగారెడ్డి తరలిన వెళ్లిన వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకత్వం రాయికోటి నరసింహులు వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుండే వికలాంగుల రూ 4000 ఉన్న పెన్షన్ రూ.6000 చేస్తామని, అలాగే వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు మరియు ఇతర చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 2016 నుండి 4000 పెంచుతామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీ అధికారం పీఠం మీద కూర్చోగానే ఇచ్చిన హామీలను మరచిపోయి మోసం చేసిందని అందులో భాగంగానే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు సంగారెడ్డి పట్టణానికి విచేస్తున్న సందర్భంగా జహీరాబాద్ నియోజకవర్గము నుండి వికలాంగులు వృద్ధులు వితంతువులు వెళ్లడం జరుగుతుంది.. వికలాంగులు, వృద్ధులు, వితంతుల నాయకులు రామ్ శెట్టి, విజయలక్ష్మి, వసీమా బేగం, శోభ, బిస్మిల్లా, బాబూజీ,ప్రభాలత, పవన్, ఊర్మిలమ్మ, భారత్, సావిత్రమ్మ, సమ్మప్ప, జహంగీర్, నరసింహులు, సుశీలమ్మ, చంద్రయ్య, సికిందర్, దవలప్పలు ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పి నాయకులు జైరాజ్ మా దిగ ఎమ్మెస్పీ జిల్లా ఉపాధ్యక్షులు, టింకు మాదిగ జహీరాబాద్ మండల అధ్యక్షులు, నిర్మల్ మాదిగ మొగుడంపల్లి మండల ఇం చార్జ్, సుకుమార్ మాదిగ, పుట్రాజ్ మాదిగ, రాజు మాదిగ, దేవిపుత్ర లు పాల్గొన్నారు.

## నూతన సబ్ కలెక్టర్ ని కలిసి పుష్పగుచ్చం అందించిన

# ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ జూలై 28 (సిరి న్యూస్) :** నియోజకవర్గనికి నూతన సబ్ కలెక్టర్ గా నియమితులైన ఎన్.ఉమాహారతి ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. వారితో పాటు దారం శంకర్ సెట్ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మెన్,తహెర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు,రమేష్ చౌహాన్ తదితరులు ఉన్నారు.

# ఎరువులను అధిక ధరకు విక్రయిస్తే లైసెన్ రద్దు

- ఎరువుల దుకాణాలను తనిఖీ
- జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్





**గుమ్మడిదల రూరల్, జూన్ 28 (సిరి న్యూస్) :** ఎమ్మార్పీ ధర కంటే అధిక ధరకు ఎరువులను విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్ తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన గుమ్మడిదల లోని ఎరువుల దుకాణాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎరువులు, మందులకు సంబంధించిన వివరాలను స్టాక్ బోర్డులో నమోదు చేయాలన్నారు. ఎరువులు ఈపిఓఎస్ ద్వారా ఆధార్ కార్డు ఎంటర్ చేసి అమ్మకాలు జరపాలని ఎరువుల షాపుల యజమాన్యులకు సూచించారు. ఎరువులను విక్రయించిన సమయంలో రైతుకు ఖచ్చితంగా బిల్లులు ఇవ్వాలని తెలిపారు. ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఎరువులు నిలవలు చేసినా సరియైన రసీదులు ఇవ్వకుండా ఎమ్మార్పీ ధర కంటే అధిక ధరకు ఎరువులను విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని తెలిపారు. మండల కేంద్రమైన గుమ్మడిదల లో 190 మెట్రిక్ టన్నులు యూరియా, 200 టన్నులు కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

- ప్రజావాణికి 54 దరఖాస్తులు
- జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 28 (సిరి న్యూస్) :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు ,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , డి ఆర్ ఓ పద్మజ రాణి లకు ఫిర్యాదులను సమర్పించారు. కాగా రెవిన్యూ -15, పౌరసరఫరాలశాఖ 09, పంచాయత్ రాజ్ 09,డి ఆర్ డి ఓ 09, వివిధ శాఖలకు సంబంధించి 12, మొత్తంగా 54 ఫిర్యాదులు అందాయి. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ పద్మజరాణి , జడ్పిసిఈఓ జానకిరెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# వెయిటింగ్ హాల్ ప్రారంభం




**సంగారెడ్డి ప్రతినిధి, జులై 28 (సిరి న్యూస్) :** కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలోని ఎన్ హెచ్-65 మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దు నుండి సంగారెడ్డి వరకూ డెక్కన్ టోల్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ రాయితీదారుగా ఉంది. సేకురా హైవేస్ లిమిటెడ్ యొక్క గ్రూప్ కంపెనీ, సి ఎస్ ఆర్ చొరవల ద్వారా సానుకూల సామాజిక ప్రభావాన్ని చూపడానికి కట్టుబడి ఉంది. సోమవారం ఉదయం మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొత్తగా నిర్మించిన వెయిటింగ్ హాల్‌ను డెక్కన్ టోల్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ వినీష్ కుమార్ రీజినల్ హెడ్, ప్రాజెక్ట్ హెడ్ రాజేష్ విచారే, డాక్టర్ సంధ్యా రాణి (మునిపల్లి మెడికల్ ఆఫీసర్), ఓపిడి నూతన గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రీజినల్ హెడ్ వినీష్ కుమార్ మాట్లాడుతూ.. ఈ ఓపిడి వెయిటింగ్ హాల్ రోగి సంరక్షణ, మొత్తం ఆసుపత్రి అనుభవాన్ని మెరుగుపరచడంలో ఒక ముఖ్యమైన అడుగు అని అన్నారు. అందరికీ అందుబాటులో ఉండే, గౌరవప్రదమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. కొత్తగా ప్రారంభించబడిన వెయిటింగ్ హాల్, ప్రతికూల వాతావరణంలో సంప్రదింపులు, వైద్య సేవల కోసం ఎదురుచూసే వారికి మరింత సౌకర్యవంతమైన, విశాలమైన రోగులకు అనుకూలమైన వాతావరణాన్ని అందించడానికి ఆలోచనాత్మకంగా రూపొందించబడింది. ఈ కార్యక్రమంలో డెక్కన్ టోల్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బంది, మునిపల్లి మెడికల్ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# 5వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



- టీపీసీసీ సభ్యులు చౌదరి సుప్రభాతం

**రామయంపేట జూలై 28 (సిరి న్యూస్):** మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో రామాయంపేట మున్సిపాలిటీనీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని టిపిసిసి సభ్యులు చౌదరి సుప్రభాత్ రావు అన్నారు. రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్ రెడ్డి కాలనీలో సోమవారం నాడు ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధికి 18 కోట్ల రూపాయలు నిధులు మంజూరు కాగా సీసీ రోడ్, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో గతంలో శంకుస్థాపన చేసిన పనులను త్వరలోనే ప్రారంభించి పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని వార్డుల్లో సిసి రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణం మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారి వెడల్పు చేయడమే కాకుండా సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని రామయంపేట మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు చౌదరి సుప్రభాత్రావు, మహంకాళి దేవాలయ కమిటీ సభ్యులు పిట్ల ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లాడి వెంకటి, సరాఫ్ యాదగిరి, యేనిశెట్టి అశోక్ గుప్తా, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, వినయ్ సాగర్, మాజీ కౌన్సిలర్లు దేమే యాదగిరి, చిలుక గంగాధర్, కాలనీవాసులు కొత్త శ్రీనివాస్, కృష్ణారెడ్డి, ఎల్లం, మెట్టి యాదగిరి. తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ఎంపీ చిత్ర పటానికి పాలాభిషేకం



**చిన్న శంకరంపేట జూలై 28 (సిరి న్యూస్):** మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు పోగుల రాజు ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు పోగుల రాజు మాట్లాడుతూ చేగుంట రైల్వే గేట్ వద్ద ఆర్వోబీ నిర్మాణానికి 45 కోట్ల రూపాయలు మంజూరు చేసారని దశాబ్దాలుగా ఉన్న సమస్యను ఇన్ని సంవత్సరాలు మెదక్ జిల్లాను ను పాలించిన కాంగ్రెస్ పార్టీ మరియు టిఆర్ఎస్ పార్టీ విస్మరిస్తే గత ఎంపీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మెదక్ ఎంపీ రఘునందన్ రావు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవి తో మాట్లాడి ఆర్ఓబి మంజూరు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సురేష్ గౌడ్,నరేందర్ రెడ్డి, ఆకుల రాజు, మంజుల, మేడి శ్రీనివాస్, తాళ్ల శివశంకర్, యచం వెంకన్న, ఉపేందర్, రమేష్, నర్సింలు, నర్ర ఎల్లం వడ్ల చంద్రమౌళి, రాంప్రసాద్, సతీష్, మహేష్, రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నూతన జిల్లా వైద్యాధికారికి ఘనంగా సన్మానం




**సంగారెడ్డి మున్సిపాలిటీ జూలై 28 ( సిరి న్యూస్) :** నూతనముగా ఇంచార్జి, జిల్లా వైద్య అధికారి గా బాధ్యతలు తీసుకున్న డాక్టర్ నాగ నిర్మల మేడం, ని పబ్లిక్ హెల్త్ & మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఐఎన్టీయూసీ - 3194 నాయకులు ఎస్, గుండయ్య జిల్లా అధ్యక్షులు, ఈర్నా భాస్కర్ రావు జిల్లా కార్యదర్శి, మరియు సంఘ నాయకులు జొన్నాడ మల్లేశం, జి స్వరూప,శ్రీ బసంత్ రావు, ముంతాజ్ అహ్మద్, విశ్వాస్ కుమార్, పి ఎస్, రఘు, సల్ల శ్రీనివాస్, లక్ష్మినారాయణ, ప్రభాకర్, రత్న కుమారి, కిషన్ నాయక్, సుగుణాకర్, రాజేందర్ రెడ్డి, మన్మోహన్ తదితరులు ఘనంగా సన్మానం చేసినారు.

# బస్సు కోసం రోడ్డెక్కిన విద్యార్థులు

- రోడ్డుపై బైఠాయించి నిరసన
- డిపో మేనేజర్ హామీతో విరమణ



**కౌడిపల్లి జూలై 28 (సిరి న్యూస్) :** పాఠశాల, కాలేజీలకు వెళ్లాలంటే బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అధికారులు స్పందించి వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలంటూ విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లో వెల్మకన్న మాజీ సర్పంచ్ జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు కాజీపేట రాజేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులు జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ.... కౌడిపల్లి మండల కేంద్రంలో కళశాల తో పాటు వివిధ పాఠశాలకు మండల పరిధి వివిధ గ్రామాల నుండి విద్యార్థులు వస్తుంటారు. కానీ గ్రామాలకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు.సరైన సమయంలో ఆటోలు లేక నడిచి వెళ్లే పరిస్థితి నెలకొంది అన్నారు.కౌడిపల్లి నుండి వెల్మకన్న ,కోట్టల,లింగంపల్లి,అందుగుల పల్లి,,కౌడిపల్లి నుంచి ధర్మసాగర్ ,పాంపల్లి,కంచనపల్లి,బూర్గుగడ్డ, అంతరం గేటు నుంచి వివిధ గ్రామకు బస్సు సౌకర్యం కలిపిస్తే విద్యార్థులకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు. కొంత మంది విద్యార్థులు కనీస సౌకర్యం లేక విద్యకు దూరం అవుతున్నారు అని తెలిపారు. గతం లో బస్సు సౌకర్యం అడిగితే మేనేజర్ కె కనీసం 50 విద్యార్థుల కు బస్సు పాసులు ఉంటే బస్సు వేస్తామని చెప్పటంతో తన స్వంత డబ్బులతో 50 పాసులు తీసినట్లు గుర్తు చేశారు. దీంతో ఏస్ ఐ రంజీత్ రెడ్డి కలుగ జేసుకుని డిపో మేనేజర్ తో ఫోన్లో మాట్లాడి నిరసన విరమింప జేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో కౌలు రైతు మృతి



**మెదక్ కలెక్టరేట్ జూలై 28 (సిరి న్యూస్) :** కరెంట్ షాక్ తగిలి మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ మండలం వాడి గ్రామ శివారులో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు వాడి గ్రామానికి చెందిన రైతు బంజ జగన్నాథం (48) భూమి కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నారు.పొలం వద్ద బోరు మోటర్ నడవకపోవడంతో స్టార్టర్ డబ్బా దగ్గర సర్వీస్ వైర్లను సరిచేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. విద్యుత్ అంతరాయంపై ట్రాన్స్కో అధికారులకు ఎల్సీ ఇవ్వమని కోరిన ఇవ్వకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మృతునికి భార్య లక్ష్మి ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు. జగన్నాథం మృతి వల్ల వాడి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# శారదాంబ మాత విగ్రహం బహుకరణ!



- సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా

**శివంపేట్ జూలై 28 (సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలో శ్రీ భగలాముఖి శక్తిపీఠంలో మరో మందిరం నిర్మాణ పనులు పూర్తయ్యాయి. వేద పండితులు శ్రీ భగలాముఖి శక్తిపీఠం ఉపాసకులు శాస్తుల వెంకటేశ్వర శర్మ సొంత నిధులతో దాదాపు 30 లక్షల రూపాయలతో శారదంబ మాత ఆలయ నిర్మాణ పనులు చేపట్టారు. శృంగేరి జగద్గురు ఆశీస్సులతో జగదాంబ ఆలయ నిర్మాణానికి పూనుకోగా పనులు చివరి దశకు చేరుకున్నాయి త్వరలోనే విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయంలో ప్రతిష్టించేందుకుగాను శారదాంబ మాత పంచలోవ విగ్రహాన్ని సమకూర్చేందుకు శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ముందుకు వచ్చారు. దాదాపు 5. లక్షల రూపాయల సొంత నిధులతో ఈ విగ్రహాన్ని నిర్మించడానికి శ్రీ భగలాముఖి శక్తిపీఠం కు తీసుకువచ్చారు శృంగేరి జగద్గురు ముహూర్తం నిర్ణయించి శారదాంబ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించేందుకు గాను ఏర్పాటు చేస్తున్నట్లు వేద పండితులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ, మరియుబగలాముఖి అమ్మవారి శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు, శారదాంబ మాత విగ్రహ దాత తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా తెలిపారు.

# పాముకాటుకు మహిళా మృతి

**చిలిపిచెడ్, జూలై 28 (సిరి న్యూస్):** పాము కాటుకు గురై మృతి చెందిన మహిళ వివరాల్లోకి వెళితే చండూరు గ్రామానికి చెందిన , ఉట్ల సత్యమ్మ (70) ఇంట్లో రాత్రి నిద్రిస్తున్న సమయంలో పాము కాటుకు గురి కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే జోగిపేట్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ డాక్టర్లు చూసి మెరుగైన చికిత్స నిమిత్తం డాక్టర్ల సూచన మేరకు సంగారెడ్డి ప్రభుత్వం ఆసుపత్రికి తీసుకెళ్లారు చికిత్స తీసుకుంటు సోమవారం ఉదయం నాలుగు గంటల సమయంలో మరణించడం జరిగిందని కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు





- గాడిచర్లపల్లి నాగమ్మ దర్శనంకు రానున్న భక్తులు
- అమ్మవారిని దర్శించుకోనున్న పలువురు ప్రముఖులు
- ముస్తాబైన కోటిపడగల సంతాన నాగదేవత ఆలయం

# చూసొద్దాం జర నాగమ్మ జాతర

**సిద్దిపేట ప్రతినిధి, జులై 28 (సిరి న్యూస్):** భక్తుల కొంగు బంగారం,కోరి కొలిచిన వారికి కోటి వరాలు కురిపించే కల్పవల్లి,కోటి పడగల సంతాన నాగదేవత అమ్మవారు. పట్టణంలోని గాడిచర్లపల్లిలో కొలువుదీరిన ప్రత్యక్ష దైవం, శ్రావణమాసం నాగుల పంచమి పర్వదినం సందర్భంగ ఆలయ వ్యవస్థాపకులు కంకణాల (ఇటుక )దశరథం స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాగమ్మ జాతర లో నాగదేవత ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వనుంది. కోటి పడగల సంతాన నాగదేవతకు ప్రతి ఏటా శ్రావణ మాసం నాగుల పంచమి సందర్భంగ నాగమ్మ జాతరను ఘనంగా నిర్వహించడం అనవాయతీగా వస్తుంది. ఆలయ వ్యవస్థాపకులు కంకణాల దశరథం స్వామి ఆధ్వర్యంలో నాగమ్మ జాతర కోసం ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈ జాతరకు సిద్దిపేట జిల్లాతో పాటు హైదరాబాద్,సిరిసిల్ల,వరంగల్,కరీంనగర్,నిజామాబాద్, కామారెడ్డి,మెదక్,అదిలాబాద్ జిల్లాల నుంచి అలాగే మహారాష్ట్ర,కర్ణాటక రాష్ట్రాల నుంచి నాగదేవత దర్శనం కోసం భక్తులు వేలాదిగా తరలి వస్తారు. ఈ నేపథ్యంలో కోటీ పడగల సంతాన నాగ దేవత ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. పెద్ద సంఖ్యలో జాతరకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు. నాగుల పంచమి నాగమ్మ జాతర సందర్భంగ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. తెల్లవారుజామున అమ్మవారికి బోనాల సమర్పన, పాలాభిషేకం,కుంకుమార్చన, అఖండ హారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆలయంలో కొలువై ఉన్న నాగలోక రక్షకుడు ఐన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు , పూజలు నిర్వహిస్తారు. కోటి పడగల సంతాన నాగదేవత ఆలయం ఆధ్యాత్మికతకు, భక్తి భావానికి నిలయం. సుమారు 40 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ ఆలయంలో నాగ దేవత విగ్రహం ఏకశిలా రూపంలో ఉండటం ఇక్కడి ప్రత్యేకత. శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, పాలరాతి శివ లింగం, పంచముఖ ఆంజనేయస్వామి,నవగ్రహ దేవాలయాలు ఇక్కడ ప్రసిద్ధి.

**- ఆలయ చరిత్ర.**

**40 సంవత్సరాల క్రితం**

సిద్దిపేట పట్టణంలోని నాసర్ పురకు చెందిన కంకణాల (ఇటుక ) దశరథం పట్టణ శివారులోని గాడిచర్లపల్లి గ్రామం వద్ద ఇటుక వ్యాపారం చేస్తూ ఉండేవారు. తాను పనిచేసే చోట వేప చెట్టు ఉండేది. అదే చెట్టు మొదట్లో ఒక పాము పుట్ట ఉండేది. అలసిపోయినప్పుడల్లా సేదతీరేందుకు ఆ చెట్టు కిందకు వెళ్లేవాడు దశరథం. తాను నిద్ర పోయినప్పుడు ఓ పాము వచ్చి అతని తలవద్ద పడగవిప్పి అడేది. దీనిని గమనించిన అక్కడి పనివాళ్ళు పలుమార్లు దశరథంకు ఈ విషయం చెప్పారు. ఆ తరువాత కొద్ది రోజులకు ఇటుక బట్టీల వద్ద ఆయన ఎటువైపు వెళ్లిన పాము ఆయన వెంట వచ్చేది. ఒకరోజు కలలో నాగ దేవత కనిపించి ఇటుక వ్యాపారం చేస్తున్న చోట వేపచెట్టు కింద ఉన్న పుట్ట ఉన్న ప్రాంతంలో ఆలయం నిర్మించాల్సిందిగా కోరింది. ఐతే తను చాలా కాలంగా సంతానం కోసం ఎదురుచూస్తున్నానని, తనకు సంతానం కలిగితే సంతాన నాగదేవత పేరుతో ఆలయాన్ని నిర్మిస్తానని దశరథం చెప్పాడు. కొద్ది కాలంలోనే దశరథంకు కూతురు పుట్టడంతో నాగతులసి అని పేరు పెట్టుకుని,ఆ వెంటనే నాగదేవత ఆదేశించినట్టుగానే కోటి పడగల సంతాన నాగదేవత పేరుతో ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించాడు. తన వ్యాపారాన్ని వదిలిపెట్టి పూర్తిగా ఆధ్యాత్మికత వైపు మరలిపోయాడు. కొద్ది రోజుల తర్వాత ఆయనకు తీవ్ర అనారోగ్యం ఏర్పడింది. ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో ఆసుపత్రిలో చేరిన కంకణాల దశరథం బ్రతకడం కష్టం ఇంటికి తీసుకు వెళ్ళమని వైద్యులు కుటుంబ సభ్యులకు చెప్పారు. చేసేది ఏమీ లేక ఆయనను ఇంటికి తీసుకువచ్చారు. అప్పటికే ఆయన పూర్తిగా స్పృహ కోల్పోయి విషమ పరిస్థితుల్లో ఉన్నాడు. ఆ సమయంలో ఆయన కొన్ని గంటలపాటు చలనమే లేకుండా ఉండిపోయాడు. ఆ తర్వాత నిద్రలో నుంచి లేచినట్లుగా లేచి కూర్చుని తనకు ఏమైంది బంధువులందరూ ఎందుకు వచ్చారు, అని అడగడంతో అందరూ ఆశ్చర్యపోయారు. కొన్ని గంటలపాటు తాను దైవ సన్నిధిలో ఉన్నానని నాగదేవత తనకు దర్శనమిచ్చి తనను తిరిగి ఆరోగ్యాన్ని ప్రసాదించిందని చెప్పారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో ఉండడంతోపాటు ఆలయాన్ని దినదిన ప్రవర్తమానంగా అభివృద్ధి చేస్తూ వస్తున్నారు. కోటి పడగల సంతాన నాగ దేవతను దర్శించుకున్న భక్తుల కోరిన కోర్కెలు తీరడంతో నిత్యం వందల సంఖ్యలో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు వస్తున్నారు. సంతానం కోసం అమ్మవారికి ముడుపులు కట్టిన భక్తులందరికీ సంతాన భాగ్యం కలగడంతో ఈ ఆలయం కోటి పడగల సంతాన నాగ దేవత ఆలయంగా ఎంతో ప్రసిద్ధి పొందింది. సిద్దిపేట పట్టణంలోని కోటి పడగల సంతాన నాగదేవత భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతూ,కోరిన కోరికలు తీరుస్తూ,భక్తులకు సుఖ సంతోషాలను అందిస్తోంది. ఆలయ ఆవరణ అంతా నక్షత్ర వృక్షాలతో ఉండటం వల్ల ఇక్కడికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక ఆనందం, మానసిక ప్రశాంతత చేకూరుతుంది.

# యువత ఉపాధికి పరిశ్రమల స్థాపన

- జిల్లా కలెక్టర్ హైమావతి





**సిద్దిపేట కలెక్టరేట్, జూలై 28 (సిరి న్యూస్) :** యువతకు ఉపాధి,అవకాశాలు పరిశ్రమల ద్వారానే వస్తాయని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ మీటింగ్ జిల్లా కలెక్టర్ హైమావతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో యువత కి ఉద్యోగ ఉపాధి అందించడం కోసం పరిశ్రమలు స్థాపన ముఖ్యమైనదని. టీజీఐ పాస్ లో వివిధ పరిశ్రమలు నెలకొల్పడానికి దరఖాస్తు పెట్టుకున్న అన్ని ఆయా డిపార్ట్మెంట్ వారిగా వెరిఫై చెయ్యాలని,ఒకవేళ యూనిట్ నెలకొల్పడానికి సుముఖంగా లేనియెడల డిలీట్ చెయ్యాలని తెలిపారు. అలాగే ఈ కమిటి లోనిసభ్యులు చర్చించి పరిశ్రమలు స్థాపనకి ఎస్సీలకు మూడు, ఎస్టీ లకు మూడు యూనిట్లు మంజూరు చేస్తున్నట్లు ఆమోదించారు.ఈ కమిటీలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి గణేష్ రామ్, ఎల్డిఎం హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# లంచం కొట్టు... ఆర్డర్ పట్టు!

- జిల్లా పంచాయతీ అధికారి డిమాండ్
- సంగారెడ్డి డీపీవో సాయిబాబాపై ప్రజావాణిలో ఫిర్యాదు
- కోర్టు అనుమతులున్నా జాన్తానై
- గత డీపీవో ఆర్డరు ఇచ్చినా వేధింపులే
- రూ.2 లక్షలు డిమాండ్ చేసిన డీపీవో
- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన కారోబార్
- వెలుగులోకి వచ్చిన డీపీవో లీలలు
- అవినీతికి నిలయంగా పంచాయతీ శాఖ


**ప్రభుత్వ కార్యాలయాల్లో లంచావతారులు పెరిగిపోతున్నారు. బిల్లులు మంజూరు చేయాలన్నా.. దస్త్రాలు ఉన్నతాధికారులకు పంపాలన్నా, రిజిస్ట్రేషన్ ఇలా ప్రతి పనికి కొందరు అధికారులు, సిబ్బంది ధర నిర్ణయించి వసూళ్లకు పాల్పడుతున్నారు. లంచాలు ముట్టజెప్పందే దస్త్రాలు ముందుకు కదలడం లేదు. ఒకవైపు అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు చేస్తూ పలువురిని పట్టుకుని కేసులు నమోదు చేస్తున్నప్పటికీ లంచావతారుల ఆగడాలకు అడ్డుకట్ట పడడం లేదు. తాజాగా సంగారెడ్డి జిల్లా పంచాయతీ అధికారిపైనే గ్రామ పంచాయతీలో గతంలో పనిచేసిన కారోబార్ జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో చర్చనీయాంశంగా మారింది. ఏకంగా జిల్లా పంచాయతీ అధికారి(డీపీఓ) అవినీతిపై ఫిర్యాదు చేయడం ఆ శాఖలో నెలకొన్న అవినీతి అధికారుల భాగోతం బయటపడింది. ఇప్పటికే డీపీవోపై అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.**





(**సంగారెడ్డి ప్రతినిధి-సిరిన్యూస్**) ప్రభుత్వ కార్యాలయాల్లో కింది స్థాయి ఉద్యోగుల నుంచి పైస్థాయి అధికారుల వరకు కాసులు ఇవ్వనిదే కనికరించడం లేదు. తాజాగా సంగారెడ్డి డీపీవో సాయిబాబాపై పటాన్‌చెరు మండలం భానూర్ గ్రామ పంచాయతీలో గతంలో కారోబార్‌గా పనిచేసిన అంకెనగారి పాండుగౌడ్ కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు. భానూర్ గ్రామానికి చెందిన అంకెనగారి పాండుగౌడ్ 16-5-1994 నుంచి భానూర్ గ్రామ పంచాయతీలో కారోబార్‌గా విధులు నిర్వహించాడు. కాగా 2019, మే 21న అప్పటి సర్పంచ్ తనను విధుల నుండి తొలగించినట్లు తెలిపారు. పాండుగౌడ్ సతీమణి ఎంపీటీసీగా ప్రత్యర్థిగా పోటీ చేసినందున తనపై కక్షగట్టి విధుల నుండి తొలగించినట్లు తెలిపారు. దీంతో హైకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేయడంతో సెప్టెంబర్ 2019లో తిరిగి విధులు నిర్వహించడానికి అనుమతినిస్తూ జిల్లా పంచాయతీ అధికారికి ఆదేశాలు ఇచ్చినట్లు వివరించారు. అప్పటి డీపీవో జైసింగ్ తనకు ఆర్డరు ఇచ్చినట్లు తెలిపారు. కానీ సర్పంచ్ తనను విధుల్లో తీసుకోకుండా అడ్డుకున్నట్లు చెప్పారు. కాగా సెప్టెంబర్ 2024లో ప్రస్తుత డీపీవో సాయిబాబాను కలిసి జైసింగ్ ఆర్డర్‌ను రీ ఆర్డర్ చేయాలని కోరగా ఇవ్వలేదన్నారు. ఎన్నిసార్లు కాళ్ళరిగేలా తిరిగినా తనకు ఆర్డర్ ఇవ్వకుండా సతాయింపులకు గురి చేశాడని ఆరోపించారు. దీంతో తనకు తెలిసిన ఓ జిల్లా అధికారితో డీపీవోకు సిఫారసు చేయిస్తే రూ.2 లక్షలు ముట్టజెప్పితే ఆర్డరు ఇస్తానని డిమాండ్ చేసినట్లు ఆరోపించారు. చివరకు పటాన్‌చెరు ఎమ్మెల్యేతో జూన్ 23, 2025న డీపీవోకు చెప్పడంతో మళ్ళీ దరఖాస్తు పెట్టాలని చెప్పడంతో ఇచ్చినట్లు తెలిపారు. అయితే డీపీవో సాయిబాబా రూ.2 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేయగా చివరకు రూ.లక్ష ఇచ్చినా ఆర్డరు కాపీ ఇస్తానని డిమాండ్ చేసినట్లు పాండుగౌడ్ తెలిపారు. దీంతో రూ.25,000 ఇవ్వడానికి వెళ్ళగా తనను ఆఫీసు నుండి వెళ్లగొట్టినట్లు తెలిపారు. నేను అడిగిన డబ్బులు ఇస్తేనే ఆర్డరు కాపీ ఇస్తానని ఖరాఖండిగా తేల్చి చెప్పినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇందులో ముఖ్య విషయమేమిటంటే హైకోర్టు అనుమతినిస్తూ ఉత్తర్వులు ఇచ్చినా, పాత డీపీవో ఆర్డర్ ఇచ్చినా కూడా వాటిని అమలు చేయకుండా చేయి తడిపితేనే ఆర్డరు ఇస్తానని డిమాండ్ చేయడం డీపీవో సాయిబాబాకే చెల్లిందని పలువురు విమర్శిస్తున్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఎలాంటి చర్యలు తీసుకోనుందో వేచిచూడాల్సిందే.

## అవినీతికి అడ్డాగా పంచాయతీ శాఖ

సంగారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబాపై ఏకంగా ప్రజావాణిలో అవినీతి ఆరోపణలపై ఫిర్యాదు చేయడంతో ఉన్నతాధికారులు ఉలిక్కిపడ్డారు. డీపీవో సాయిబాబాపై ఇటీవలిగా అనేక అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. పటాన్‌చెరు, జిన్నారం, గుమ్మడిదల తదితర మండలాల్లో విచ్చలవిడవిగా వెలుస్తున్న అపార్టుమెంట్లు, అక్రమ వెంచర్లకు గ్రామ పంచాయతీ అనుమతి పేర విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నట్లు సమాచారం. ఎక్కడ ఏ కొత్త భవనం కనిపించినా అందుకు సంబంధించి కార్యదర్శులు వసూళ్ళకు పాల్పడి డీపీవోకు వాటాలు ఇస్తున్నట్లుగా తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేగాకుండా డబ్బులు ఇవ్వనిదే ఎలాంటి అనుమతి కూడా రాదని, డబ్బులు ఇస్తే ఎలాంటి అనుమతైనా సాఫీగా మంజూరు చేస్తారనే అపవాదులు వినిపిస్తున్నాయి. డీపీవో కనుసన్నల్లోనే లక్షలాది రూపాయలు కిందిస్థాయి సిబ్బంది నుండి చేతులు మారుతున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. డీపీవో అవినీతిపై కిందిస్థాయిలో పనిచేసిన కారోబార్ ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జిల్లా చరిత్రలోనే ఈ శాఖలో ఇదే మొదటిసారి. ఈ విషయమై జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబాను వివరణ కోసం ఫోన్‌లో సిరి ప్రయత్నించగా ఆయన స్పందించక పోవడం గమనార్హం.







7/28/25, 12:45 PM Prajavani Government of Telangana

Prajavani Acknowledgement Receipt

| | |
|---|---|
| Name | :Pandu Goud |
| Mobile No. | : 9440265126 |
| Address | :Banoor,Banoor,Banoor |
| Village | :BHANUR |
| Mandal | :PATANCHERU |
| Grievance Subject | :Requests |

Your Grievance is Registered vide Registration no.SRDDC/E/2025/01195 On28-07-2025Please keep the registration number for all future correspondence. Your Grievance is sent to District Collectorate Sangareddy

కలెక్టర్ కార్యాలయం ప్రజావాణి 28 JUL 2025 సంగారెడ్డి జిల్లా